

హైదరాబాద్ వార్త

# ప్రియ నేస్తమా..'మిస్ య్యూ'



**పెంపుడు శునకం మృతితో హీరో వెంకటేష్ ఆవేదన**

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేశ్ పెంపుడు శునకం గూగుల్ మరణించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకుంటూ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు. గత 12 సంవత్సరాలుగా తమతోనే ఉన్న గూగుల్ తమ జీవితాల్లో షరతులు లేని ప్రేమను, అందమైన జ్ఞాపకాలను నింపిందని వెంకటేశ్ తెలిపారు. "నా ప్రియమైన గూగుల్.. నువ్వే మా జీవితాల్లో వెలుగులు నింపావు. ఈ రోజు నీకు వీడ్కోలు పలికాం. నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేనిది. నా ప్రియ నేస్తమా.. నిన్ను ఎప్పటికీ మిస్ అవుతాను అంటూ తన బాధను వ్యక్తం చేశారు.

వెంకటేశ్‌కు జంతువులంటే, ముఖ్యంగా శునకాలంటే ఎంతో ప్రేమ. తన పెంపుడు శునకాన్ని కేవలం పెంపుడు జంతువుగా కాకుండా, కుటుంబంలో ఒకరిగా చూసుకున్నారు. అలాంటి ఆత్మీయ నేస్తం దూరమవ్వడంతో ఆయన తీవ్రంగా కలత చెందారు. వెంకటేశ్ పెట్టిన ఈ పోస్ట్ చూసిన ఆయన అభిమానులు, నెటిజన్లు స్పందిస్తూ.. ఆయనకు ధైర్యం చెబుతున్నారు.



నెక్లెస్‌రోడ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు

# 27 కృత్రిమ కొలనులు

- నగరంలో నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి
- 20 ప్రధాన లేక్‌లు
- 134 స్థిర క్రేన్‌లు, 259 మొబైల్ క్రేన్‌లు
- హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు
- డిఆర్ఎఫ్ టీంలతోపాటు 200 మంది గజ ఈతగాళ్లు
- 303.3 కి.మీ మేర ప్రధాన ఊరేగింపు మార్గాలు
- 160 గణేష్ యాక్షన్ టీంలు
- నిమజ్జన ప్రాంతాల్లో 14,486 మంది శానిటేషన్ సిబ్బంది
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఈమేరకు సోమవారం నెక్లెస్ రోడ్డు మార్గంలో పీపుల్స్ ప్లాజా, సన్ రైజింగ్ పాయింట్, లేక్ వ్యూ పార్క్ బతుకమ్మ కుంట, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్‌లలో నిమజ్జన ఏర్పాట్లను అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ తో కలసి బ్యారికేడింగ్, లైటింగ్, క్రేన్ ల ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 72 కృత్రిమ కొలనులు నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్‌లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లను, డిఆర్ఎఫ్ టీంలను, 200 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. అలాగే పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేశామన్నారు. 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను సిద్ధం చేశామన్నారు. స్వచ్ఛతకు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ మూడు షిఫ్టులలో పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. మిగతా 3లో

# ప్రయాణీకుల సహనానికి పరీక్ష..

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనం నేపథ్యంలో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో అమలు చేసిన ట్రాఫిక్ ఆంక్షలతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చేపట్టిన చర్యలు వాహనదారులకు గుదిబండలా మారింది. గ్రేటర్ మహానగరంలో ట్రాఫిక్ వలయం గురించి చెప్పనవసరం లేదు, సాధారణ రోజుల్లోనే వాహనాల రద్దీతో రహదారులతో పాటు అంతర్గత రోడ్లు కిటకిటలాడుతాయి. మరీ ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో(పీక్ అవర్స్) ట్రాఫిక్ జామ్ సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంటి నుంచి బయలుదేరింది మొదలు గమ్యస్థానం చేరే వరకు ఎంత సమయం పడుతుందో అంచనా కూడా వేసే పరిస్థితి ఉండదు. కాగా, ప్రస్తుతం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ డైవర్షన్స్‌తో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. సాధారణ రోజుల్లో కిలో మీటర్ ప్రయాణానికి గరిష్టంగా ఐదు నిమిషాల్లో చేరుకునే వాహనదారులు ప్రస్తుతం ట్రాఫిక్ అధికారులు అమలు చేసిన ఆంక్షలతో ఆయా రూట్లలో విపరీతమైన రద్దీ కారణంగా కిలో మీటర్ ప్రయాణానికి సుమారు ఆరగంట పడుతుందని వాపోతున్నారు. ఆగస్టు 29 నుంచి అమలైన ట్రాఫిక్ ఆంక్షలు నిమజ్జనం పూర్తయ్యే వరకు కొనసాగనుంది. మొదటి మూడ్రోజులు వీకెండ్ కావడంతో వాహనదారులు ఎక్కువగా బయటకు రాలేదు. కానీ, సోమవారం మాత్రం స్కూల్స్, కాలేజీలు, కార్యాలయాలు ఓపెన్ అవడంతో పీక్ అవర్స్‌లో వాహనాలు ఒక్కసారిగా రోడ్లపైకి రావడం, దానికి తోడు ట్రాఫిక్ డైవర్షన్స్‌పై సరైన అవగాహన లేకపోవడంతో వాహనదారులు ప్రత్యక్ష నరకం చూశారనే చెప్పాలి.

**చీమల దండులా కదులుతున్న వాహనాలు..**

ఆయా రూట్లలో వాహనాల మళ్లింపులు చేపట్టిన అధికారులు వాహనాల రద్దీని అంచనా వేయకపోవడంతో, వాహనాలు భారీగా గుమిగూడి నత్తనడకన సాగాయి. కొన్ని ప్రాంతాల్లోని రోడ్లు ఇరుకుగా మిగతా 3లో



**ట్రాఫిక్ ఆంక్షల ఎఫెక్ట్**

- నగరంలో నత్తనడకన వాహనాల రాకపోకలు
- కిలో మీటర్ ప్రయాణానికి ఆరగంట సమయం
- వాహనాల మళ్లింపు రూట్లలో క్లియరెన్స్ చర్యలు శూన్యం
- రోడ్ల కిరుపక్కలా అక్రమ పార్కింగ్
- చిన్న దుకాణాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- జాడలేని ట్రాఫిక్ సిబ్బంది.. ఇష్టారీతిన డ్రైవింగ్

ట్రాఫిక్ స్తంభించడంతో వాహనాలతో క్రిక్కిరిసిన రహదారులు. (ఇన్‌సెట్‌లో) ట్యాంక్‌బండ్‌పై నిమజ్జన దృశ్యం

# పాపం పసివాడు!

- తండ్రి నడుపుతున్న ఆటో చక్రాల కింద పడి 13 నెలల బాలుడు బలి
- బంతి కోసం ఆటో కిందకు వెళ్లిన చిన్నారి
- కుమారుడిని గమనించకుండా ఆటోను వెనక్కి తిప్పడంతో ప్రమాదం
- తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి



ఆటో చక్రాల కింద పడి మృతిచెందిన లోహిత్

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. 13 నెలల బాలుడు తన తండ్రి నడుపుతున్న ట్రాలీ ఆటో చక్రాల కింద పడి మరణించాడు. అప్పటిదాకా తల్లిదండ్రులతో కలిసి ఆడుకున్న ఆ చిన్నారి తన తండ్రి ఆటోను వెనుకకు తీస్తున్న క్రమంలో అకస్మాత్తుగా ఆటో వెనుక చక్రాల కిందకు వచ్చాడు. పసివాడిని గమనించని తండ్రి ఆటోను వెనుకకు తీయగా తలకు తీవ్రగాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తమ కళ్లముందే తమ కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు, స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలిపిన వివరాల ప్రకారం....యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట గ్రామానికి చెందిన కళ్లెం నరేష్ అతని భార్య, పిల్లలతో కలిసి అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌కు ఎదురుగా నివాసముంటూ ఆటోనడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో నరేష్ సోమవారం ఉదయం 8గంటల సమయంలో తమ ఇంటి ముందున్న ఆటోను వెనుకకు తీస్తున్న క్రమంలో అతని 13 నెలల చిన్నారి బాలుడు కళ్లెం లోహిత్ బంతితో ఆడుకుంటూ అకస్మాత్తుగా ఆటో కిందకి వచ్చాడు. ఇది గమనించని నరేష్ ఒక్కసారిగా ఆటోను వెనుకకు తీయగా ఆటో వెనుక భాగంలో ఎడమ వైపు టైరు లోహిత్ తలపై నుంచి వెళ్లింది. ఈ ఘటనలో లోహిత్‌కు తీవ్ర గాయాలై అక్కడకక్కడే మృతిచెందాడు. దీంతో ఒక్కసారిగా షాక్ గురైన తల్లిదండ్రులు తమ కళ్లముందు ఆడుకుంటున్న తమ కుమారుడి ప్రాణాలు క్షణాల్లోనే కోల్పోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం బాలుడి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికీ తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



గన్‌పార్క్ జంక్షన్, బిఆర్కె భవన్ వద్ద సుందరీకరణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి

# మహా నగరానికి మరిన్ని మెరుపులు

- అంతర్జాతీయ స్థాయిలో సుందరీకరణ
- అన్ని ప్రధాన కూడళ్లలో అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీ
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సుందరీకరణ చేపట్టామని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. గన్‌పార్క్ జంక్షన్, బిఆర్కె భవన్ దగ్గర సుందరీకరణను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ సురేఖలతో కలసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ సమీపంలో గన్‌పార్క్ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడమే కాకుండా డిజిటల్ మెకానిజంతో కూడిన అత్యాధునిక డైనమిక్ వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశామని, అదేవిదంగా బిఆర్కె భవన్ కూడలిలో రకరకాల ఆకారాలతో ప్రజలకు విజ్ఞానం తోపాటు ఆహ్లాదకరమైన వాతారణం, సంతోషాన్ని కలిగించే విధానంగా తీర్చి దిద్దామన్నారు. ఇవి దృశ్యపరంగా ఆకర్షణీయమైన ప్రదర్శనను సృష్టిస్తుందని, నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో అత్యధిక డిజిటల్ టెక్నాలజీను ఉపయోగిస్తూ సుందరవందనంగా రానున్న రోజుల్లో తీర్చి దిద్దుతామని అన్నారు. ఇప్పటికే అనేక చోట్ల ప్రధానమైన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దామని, పర్యాటకులుగాని, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలుగాని ఒక్కసారి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తే వారు మళ్ళి మళ్ళి ఈ నగరాన్ని సందర్శించాలన్న భావం వారిలో కలగజేసే విదంగా నగరాన్ని సర్వసుందరంగా తీర్చిద్దిదామని తెలిపారు.

# మళ్లీ చికున్‌గున్యా

- పంజా విసురుతున్న మహమ్మారి
- ఫీవర్ హాస్పిటల్‌లో రోజూ వందలాది మంది ఔట్‌పేషెంట్లు
- జ్వరం తగ్గినా వదలని కీళ్లనొప్పులతో బాధితులు విలవిల
- వృద్ధులు, చిన్న పిల్లల్లో సమస్య తీవ్రం



**హైదరాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** దోమలు విజృంభిస్తున్నాయి. వీటితో పాటే జ్వరాలు చెలరేగుతున్నాయి. నగరంలోని ప్రతి కాలనీ, బస్తీల్లో డెంగీ, గన్యా జ్వరాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఒక్క ఫీవర్ హాస్పిటల్‌లోనే ప్రతి రోజూ 700 నుండి 800 మంది ఔట్‌పెషెంట్లుగా నమోదవుతున్నారు. ఇందులో దోమ కారక వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఈసారి చికున్‌గున్యాతో బాధపడుతున్నవారి సంఖ్య బాగా పెరిగింది. అప్పుడెప్పుడో తీవ్రంగా విచుకుపడిన గున్యా మరోసారి పంజా విసురుతోంది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో డెంగీ కంటే ఎక్కువగా విజృంభిస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండ అందరినీ చుట్టబెడుతోంది. జ్వరం, ఒళ్లు, కీళ్ల నొప్పులు. అంగుళం కదల్లేనంతగా బంధిస్తోంది. జ్వరం తగ్గినా నొప్పులు దీర్ఘకాలం కొనసాగుతున్నాయి. ఈసారి గున్యా నుంచి కోలుకోవడానికి ఎక్కువ రోజులు పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల్లో కీళ్లనొప్పులు దీర్ఘకాలం వెంటాడుతున్నాయి. చాలా మంది నెల కన్నా ఎక్కువగా వీటితో బాధపడుతున్నారు. ఈ జబ్బు అల్ఫా వైరస్‌ల జాతికి చెందిన చికున్‌గన్యా వైరస్‌తో సంక్రమిస్తోంది. ప్రధానంగా ఈడిస్ ఈజిప్టై, ఈడిస్ ఆల్బోపిక్టస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఇన్‌ఫెక్షన్ గలవారిని కుట్టిన దోమ మరొకరిని కుట్టినప్పుడు వైరస్ ఇతరులకు సోకుతుంది. తొలిసారి ఈ జబ్బు 1952లో టాంజానియాలో బయటపడింది.

**లక్షణాలు ఇవీ..**

గన్యా వైరస్ గల దోమ కుట్టాక కొందరికి రెండు రోజుల్లోనే లక్షణాలు బయటపడొచ్చు. కొందరికి 12 రోజుల తర్వాత కనిపించొచ్చు. గన్యాలో ఉన్నట్టుండి, హఠాత్తుగా 102 డిగ్రీల కన్నా ఎక్కువ తీవ్రతతో జ్వరం వస్తుంది. అనంతరం తీవ్రమైన కీళ్లు, కండరాల నొప్పులు మొదలవుతాయి. చిన్న కీళ్లు ఎక్కువగా ప్రభావితం అవుతాయి. ప్రధానంగా చేతులు, మణికట్టు, కాళ్లు, మడమలు, భుజాల్లో నొప్పి ఉంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. తీవ్ర జ్వరం, నొప్పులతో మనిషి అంగుళం కూడా కదల్లేడు. అడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. నొప్పులు ఉదయం పూట మరింత ఎక్కువగానూ ఉంటాయి. కొందరికి చర్మం మీద దద్దు, దురద కూడా ఉండొచ్చని బాగ్ అంబర్‌పేటకు చెందిన డాక్టర్ ధనుంజయ పేర్కొన్నారు.

**చికిత్స ఇలా..**

జ్వరం వచ్చిన తొలిరోజుల్లో డెంగీ, గన్యా ఒకేలా ఉంటాయి. దీనికి నొప్పి మందులు వాడకపోవడమే మంచిదని వైద్యులు పేర్కొంటున్నారు. పారాసిటమాల్ మాత్రలు వేసుకుంటే చాలు. గన్యా నిర్ధరణ అయ్యాక ఐబుప్రొఫెన్, డైక్లోఫెనాక్ వంటి ఎన్ఎస్ఏఐడీ రకం నొప్పి మందులు వాడుకోవచ్చు. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడం ముఖ్యం. తగినంత నీరు, ద్రవాలు తీసుకోవాలి. బాగా విశ్రాంతి తీసుకోవాలి. నొప్పులు మరీ అంతగా వేధిస్తే ట్రెమడాల్ ఉపయోగపడుతుందని డాక్టర్ ధనుంజయ తెలియజేశారు.

# వాటీజ్ దిస్ డర్టీ!

- అంగన్‌వాడీ కేంద్రాల తీరుపై కలెక్టర్ తీవ్ర అసహనం
- నిరంతరం తనిఖీ చేపట్టాలని సిడిపిఓలు, సూపర్వైజర్లకు ఆదేశం



చిన్నారులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ హరిచందన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నగరంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ హరి చందన దాసరి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా లేని పరిస్థితులపై విస్మయం వ్యక్తంచేస్తూ సంబంధిత అధికారులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యూసుఫ్ గూడ ఆరోగ్యనగర్‌లో గల నాట్కో అంగన్వాడి కేంద్రం, సుభాష్ నగర్‌లోగల మరో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ప్రాంతంలో గల అంగన్వాడి కేంద్రం సరిగా లేకపోవడంతో పిల్లలను ఆరోగ్య నగర్ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. పిల్లలు, గర్భవతులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. గర్భవతులకు క్రమం తప్పకుండా టీకాలు అందించాలని సూచించారు. జిల్లాలో వర్షాలు తరచుగా పడుతున్నందున పిల్లలకు వ్యాధులు సోకకుండా వారి ఆరోగ్య పరిరక్షణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎన్ హెచ్‌పి ఎస్‌యాప్‌ను పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. తదుపరి పిల్లల సంఖ్య, స్టాక్ వివరాలు అలాగే హాజరు పట్టికను పరిశీలించారు. నిబంధన మేరకు పిల్లల యొక్క వయస్సుకు తగ్గ ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించి సంబంధిత యాప్ లో నమోదు చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను తరచుగా మిగతా 3లో

# బిసి బిల్లు.. సంబురం

- రాహుల్, రేవంత్ చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం



ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభలో బిసి బిల్లుకు ఆమోదం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అరవిందకుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మిగతా 3లో

# పనిచేసేవారినే గెలిపించండి

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**జూబ్లీహిల్స్‌లో రూ.4.60 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అన్ని వేళలా కట్టుబడి ఉందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డిలతో కలిసి రూ. 4.60 కోట్ల వేయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కార్మికనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకట్‌స్వామి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి దాదాపు రూ. 20 కోట్ల పనులు మంజూరయ్యాయని దానిలో రూ. 4.60 కోట్లతో మిగతా 3లో

## మాంత్రికుడి అసభ్య ప్రవర్తనపై కేసు నమోదు

**మెహిదీపట్నం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మహిళపై చేయి చేసుకున్న ఓ వ్యక్తిపై స్థానికులు దాడి చేసి గాయపరిచిన సంఘటన టప్పాచ బుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ బి.అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం...అహ్మద్ ఖాన్ అనే అతను జిర్రాలో ఓ దుకాణం నిర్వహిస్తూ మాంత్రికుడిగా గుర్తింపు పొందాడు. రాజేంద్రనగర్‌కు చెందిన ఓ మహిళ గత కొన్ని రోజులుగా తన భర్త కనిపించడం లేదని, ఏదైనా మార్గం చూపాలంటూ అహ్మద్ ఖాన్‌ను ఆశ్రయించింది. ఆ సమయంలో మాంత్రికుడు తన పట్ల అసభ్య కరంగా ప్రవర్తించాడని అరుస్తూ అతడిపై ఆమె దాడి చేసింది. విష యం తెలుసుకున్న స్థానికులు కూడా దేహశుద్ధి చేయడంతో మాంత్రి కునికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న టప్పాచ బుత్ర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపు లోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు అహ్మద్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ...తాను కిరాయికి ఉంటున్న దుకాణం యజమానితో గత కొంతకాలంగా గొడవ జరుగుతోందని ఈ క్రమంలో మహిళను అడ్డుపెట్టుకొని తనపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.

## రెగ్యులర్ పద్ధతిలో పిఇటి పోస్టులు భర్తీ చేయాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** ప్రతి పాఠశాల, కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను రెగ్యులర్ పద్ధతిలో నియమించాలని తెలంగాణ నిరుద్యోగ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం డిమాండ్ చేసింది. సిఎం రేవంత్‌రెడ్డి కాంట్రాక్ట్ పద్ధతిలో పిఇటి పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సంఘం అధ్యక్షుడు మాదగొని సైదులుగౌడ్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రత్యేక డిఎస్సీ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయాలని, రెగ్యులర్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమా వేశంలో చాగంటి రాజేష్, గోపి, నాగరాజు, నగేష్, ఓంకార్, భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత సర్కారు భూ పందేరంపై విచారణ జరపాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హాయంలో పాలకులు కుకట్‌పల్లిలోని రంగనాయకస్వామి దేవాలయం సమీపంలోని వేల కోట్ల రూపాయల విలువలగల 128 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐడిఎల్ (ఇండియన్ డినోటర్ లిమిటెడ్) కంపెనీకి ధారదత్తం చేశారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఈ భూకోణంపై తక్షణమే విచారణ జరిపి భూమిని స్వాధీనం చేసుకుని నిందితులపై చర్యలు తీసు కోవాలని ఆయన న సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్లు 627, 629, 1011/1, 1011/2, 1011/3, 1011/4లోగల భూమిని ఆ కంపెనీకి 2021లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ 1000 రూపాయలకే 128 ఎక రాలు ఇచ్చారని వివరించారు.

## పార్కింగ్ స్థల్లాలోనే ఆటోలను నిలపండి

**జీడిమెట్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఆటో రిక్షా ప్రయాణికులను సురక్షి ంతగా గమ్యానికి చేర్చే రవాణా వాహనమని సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం పాండు బస్తీలో ఆటో రిక్షా స్టాండును సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఆటోల కోసం కాలనీ వాసులు ఒక స్థలాన్ని కేటాయించడం గర్వించదగ్గ విషయం సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ఆటో స్టాండ్లు ఏర్పాటు వలప్రజలు ఆటో రిక్షాల కోసం సులభంగా వెతకడానికి ఆటో స్టాండ్‌లు సహాయపడతాయన్నారు. నిర్ణీత స్థలాలలో ఆటో రిక్షాలను నిలబెట్టడం ద్వారా, ఆటో స్టాండ్‌లు రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తాయని, ఆటో రిక్షాలు రోడ్ల వెంబడి ఆగిపోకుండా, నిర్దిష్ట స్థలంలో ఉండటం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. వినియోగదారులు ఆటో కోసం వెతకడానికి సమయం వృధా చేయకుండా, నేరుగా స్టాండ్‌కు వెళ్లి వెహికల్‌ను తీసుకోవచ్చునని తెలిపారు. అలాగే ఆటో స్టాండ్‌లు ఆటోలను అద్దెకు తీసుకోవడానికి ఒక కేంద్రంగా పనిచేస్తాయని, ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా మీకు కేటాయించిన స్థానంలోనే పెట్టాలని సురేష్ రెడ్డి డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాండు బస్తీ కమిటీ నాయకులు, సభ్యులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

**నిజాంపేట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్, వై. అనూష తన పుట్టినరోజు సందర్భంగా హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎం.బి.బి.ఎస్ (వైద్య) విద్యార్థిని రాత్లవాత్ సునీతకి ఆర్థిక సాయం అందజేశారు. అనూష, క్రాంతి చేతుల మీదుగా రూ.20,000 ఆర్థిక సాయా న్ని చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు.



విద్యార్థినికి ఆర్థిక సహాయాం అందజేస్తున్న దృశ్యం

రాత్లవాత్ సునీతకి కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. కుటుంబ నేపథ్యం సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ తండ్రి ఆటో నడుపుతున్నాడు. తల్లి మతిస్థి మితంతో ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న వైద్య విద్యార్థినీ కుటుం బానికి రూ.20,000 అందించి, ఆసరాగా నిలబడిన అనూష, క్రాంతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో అన్నా చెల్లెళ్ల ప్రతిభ

**నిజాంపేట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** బెంగుళూరులో ఆదివారం కోరమంగళ స్టేడియంలో జరిగిన కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో తెలంగాణ రాష్ట్రం తరపున కరాటే కుమతే బాలుర అండర్13 సంవత్సరాల విభాగంలో +55 కేజీ విభాగంలో చిన్ని నిఖిల్ సాయి కరాటే కుమతేలో రజిత పతకం సాధించాడు. చిన్ని అనన్య బాలికల 9 సంవత్సరాల విభాగంలో +35 కేజీ విభాగంలో కాంస్య పతకము సాధించింది. నిఖిల్, అనన్యలు నిజాంపేట్ ప్రగతి సెంటర్ స్కూల్లో చదువుతున్నారు. వీరిద్దరూ అన్నా చెల్లెళ్ళు. నిఖిల్ ,అనన్య నిజాంపేట్‌లోని తమ్ముండో కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో సెన్సే వి. దుర్గాప్రసాద్, సెన్సే అబ్దుల్ బాకీ మాస్టర్‌ల దగ్గర గత నాలుగేళ్లుగా కరాటే నేర్చుకుంటున్నారు.




పతకాలతో అన్నా చెల్లెళ్ళు..



జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం

## జాతీయ రహదారిపై కుప్ప కూలిన భారీ వృక్షం

**అత్తాపూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని భారీ వృక్షం కూలీ బెంగళూరు-ఆరంఘర్ జాతీయ రహదారిపై పడింది.అయితే ఆ సమయంలో ఎవ్వరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఆ భారీ వృక్షం కూలి రోడ్డు మొత్తం పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం వక్షాన్ని తొలగించారు.

# లంబోదర లావణ్యం భక్తజన పరవశం



గుడిమల్కాపూర్ బాలాజీ నగర్‌లో కొలువుదీరిన ప్రత్యేక పూజలు చేస్తున్న ఠాకూర్ జీవన్ సింగ్



లంగర్ హౌస్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకట రాములును సన్మానిస్తున్న స్థానికులు



ప్రకాశంనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న డా.కోటనీలిమ, విశాల్‌సుధామ్



మాతాజీనగర్‌లో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి.



ఖైరతాబాద్‌లో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం నాయకులు



కూకట్‌పల్లిలో అన్నదానం చేసిన దాతలను సత్కరిస్తున్న దృశ్యం



రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ న్యాయవాదులు



నిజాంపేట్‌లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నాయకులు



పూజలు చేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ నేత బండి రమేష్



వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



యాదవ బస్తీలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



మధురానగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



జిహెచ్‌ఎంసి జోనల్ కార్యాలయంలో అన్నదానం చేస్తున్న జెడ్‌సీ రవికిరణ్



బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల తదితరులు



వైఎంసీఏ మండపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ముత్యాలు తదితరులు



శ్రీ గజనా హోమ్స్ కొంపల్లిలో నృత్యం చేస్తున్న చిన్నారులు



రవింద్ర నగర్ కాలనీలో లక్ష్మి గణపతి హోమం చేస్తున్న దృశ్యం



లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామివారికి బిల్వార్చన నిర్వహించిన దృశ్యం



గాంధీ నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిఆర్‌ఎస్ నేత ఎంఎన్.శ్రీనివాసరావు



రామ్‌నగర్‌లో గణపతి మండపాన్ని దర్శించుకున్న హర్యానా పూర్వ పూర్వగవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి



ఉస్మాన్‌షాహిలో దుర్గాసేవా సమితి సభ్యులు

## రాష్ట్రపతికి అలై బలై ప్రతినిధుల ఆహ్వానం

**ముషీరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం విజయదశమి రోజు నిర్వహించే అలైబలై కార్యక్రమంకు రావల్సిందిగా భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. సోమ వారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కలసి ఈ సంవత్సరం అక్టోబర్ 3వ తేదీ నిర్వహించబోయే అలై బలై కార్యక్రమం గురించి వివరించి, ఆహ్వాన పత్రిక అందచేశారు. ప్రేమ, ఆప్యాయత మరియు సోదర భావంచాటే అలై బలై ఎంతో మంచి కార్యక్రమమని, ఇటువంటి కార్యక్రమం అనేక సంవత్సరాలుగా మీ ఆధ్వర్యంలో కొనసాగటం అభినందనీయమని ప్రశంసించారు.



రాష్ట్రపతికి ఆహ్వాన పత్రిక అందచేస్తున్న బండారు దత్తాత్రేయ

## పన్నుల పేరుతో వేధింపులు మానుకోవాలి

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

**ముషీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చిన్న మధ్యతరగతి వ్యాపారులను పన్నుల పేరుతో వేధించటం మానుకోవాలని సికింద్రా బాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కమర్షియల్ ట్యాక్స్ విభాగంలోని అధికారులకు టార్గెట్లు ఇచ్చి, చిన్న, మధ్య తరగతి వ్యాపారులను అక్రమంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కరోనా సమ యంలో ఎంతో నష్టాలను చవిచూసిన చిన్న వ్యాపారులు ఇప్పుడిప్పుడే నిలదొ క్కుకుంటూ ఉంటే, పాత బకాయిలు పేరుతో వారిని వేధించటం ఏం న్యాయమని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రతి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉందని, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి వైఖరి మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎన్.ప్రకాష్, నాగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



జింఖానా గ్రౌండ్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదిరులు

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** చదువుతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ జింఖానా క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ, ఖోఖో క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ప్రియ దర్శిని జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్, డిప్యూటీ డిఈ.ఓ.గుండప్పా, ప్రసన్న, రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిచయస్తునితో ఫోన్‌లో మాట్లాడుతోందని...

### భార్యపై కత్తితో దాడి.. భర్తపై కత్తితో ఎదురుదాడికి దిగిన భార్య

**జగద్గిరిగుట్ట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** భార్యభర్తల మధ్య మాటామాటా పెరిగి పట్టరాని ఆవేశంతో ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. భార్య కళ్యాణి, భర్త శ్రీధర్‌లు పిజెఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరిమధ్య గత 2 సంవత్సరాలుగా విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. కళ్యాణికి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తితో ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుతోందనే అనుమాంతో శ్రీధర్ దాడి చేయగా మెడపై గాయాలు అయ్యాయి. వెంటనే కళ్యాణి కూడా తిరగబడి భర్తపై దాడి చేయగా అతని చేతికి గాయాలయ్యాయి. వీరిద్దరు చికిత్స నిమిత్తం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



మారేడ్‌పల్లిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్,కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

## మోండా డివిజన్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దుతా

### ఎంపి ఈటల, ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలో మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌లు తెలి పారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లి, ఎరుకల బస్తీల్లో 61.50లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోండా డివిజన్‌ను మరింత అభివృద్ధి పర్చేందుకు రాష్ట్ర ప్రభు త్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కంటోన్మెంట్ నియోజకర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా రానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు బద్రినాథ్‌యాదవ్, అల్లాడి గౌరి శంకర్, సంతోష్ యాదవ్, నంది కంటిరవి, ఆర్.డి.నాగేశ్ యాదవ్, బాబురావ్, వరలక్ష్మి, గణేష్ దేవాలయం చైర్మన్ అరవిందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సిఈఓతో బేటీ అయినా ఎంప ఈటెల రాజేందర్, బోర్డు మెంబర్ బానుక నర్మధ తదితరులు

## మార్ట్‌గేజ్ సిస్టమ్‌లో మార్పులు తీసుకు రావాలి : ఈటల

**కంటోన్మెంట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టడంలో మార్ట్‌గేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడంతో 150, 200 గజాల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మారిట్‌గేజ్ సిస్టమ్‌ను మార్చాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సిఈఓ పల్లవి, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ స్థలాలపై వచ్చిన రూ. 303 కోట్లు డ్రైనేజీ,రోడ్లు, ఓపెన్ నాలా ఏర్పాటు చేయడానికి ఖర్చు పెట్టాలని సూచించారు. డ్రైనేజీ పైపలైన్‌లో వర్షపు నీరు కలువకుండా వేర్వేరుగా ఏర్పాటు చేసి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డితో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ

**కంటోన్మెంట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ బేటీ అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను పరిచయం చేయడంతో వారికి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కి కరచాలనం ఇస్తున్న ఉప రాష్ట్ర పతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి. ఫొటోలో సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న మన్నె శ్రీధర్‌రావు

## జివో 99ను రద్దు చేయకపోతే యుద్ధమే

### మాల ఐక్య సంఘాల హెచ్చరిక

**సైఫాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి మాల, మాల అనుబంధకులాలకు అన్యాయం చేశారని మాల ఐక్య సంఘాలు ఆరోపించాయి. తక్షణమే జివో నెంబరు 99ను రద్దు చేసి, 22 శాతం ఉన్న రోస్టర్ పాయింట్లను రద్దు చేసి, 16 రోస్టరు పాయింట్లను కేటాయించాలని డిమాండ్ చేశాయి. లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, మాల పోలిటికల్ జెఎసి ఛైర్మన్ డా.మంచాల లింగస్వామి, జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్ తదితరులు మాట్లాడారు. జరిగన అన్యాయంపై యుద్ధం చేయడానికి మాలలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాల ప్రజా ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించాలని, లేని పక్షంలో వారి నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్

## అన్ని ప్రాంతాల అభివృద్ధికీ కృషి చేస్తా

**జగద్గిరిగుట్ట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్‌లో దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్లో అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి సదుపాయము తదితర మౌలిక వసతులు కల్పనలో రాజీ పడకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు గణేష్, మల్లేష్ గౌడ్ విట్టల్ ముదిరాజ్, మల్లాచారి, కె.వి రాజు, మంజుల, సోమయ్య, సాయిలు యాదవ్, హనుమంతు, త్రివేణి, బస్తివాసులు పాల్గొన్నారు.



విఎన్‌ఆర్ విజెఐఈటిలో నెక్స్‌జెన్ నెక్సస్‌లో పాల్గొన్న వక్తలు

## భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు రావాలి

**నిజాంపేట్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** డ్రైవ్స్, ఛాసిస్ టెక్నాలజీలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి జర్మనీకి చెందిన టెక్నాలజీ సంస్థ జెడ్ ఎఫ్, తన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం "నెక్స్‌జెన్ నెక్సస్ 2025" రెండవ ఎడిషన్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్ ఎఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫిలిప్ గాస్నియర్, విఎన్‌ఆర్ విజెఐఈటి ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.డి. నాయుడు నాయకత్వం వహించారు. అదేవిధంగా, జెడ్ ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ హెల్గర్ క్రాఫ్ట్, జెడ్ ఎఫ్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ టెక్ సెంటర్ ఇండియా కృష్ణస్వామి జంబునాథన్, జెడ్ ఎఫ్ ఇండియా ఇంజినీరింగ్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఝూలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులు అకాడమిక్ రంగం, పరిశ్రమ మధ్య ఉన్న అంత రాన్ని తగ్గించి, యువ ఇంజినీర్లను శిక్షణ, మెంటార్షిప్, అత్యాధునిక ఆటోమోటివ్ టెక్నాలజీల అనుభవం ద్వారా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని విద్యాసంస్థలతో కలిసి పని చేస్తూ, తదుపరి తరం ఇంజినీర్లు, ఆవిష్కర్తలను సాధన చేయాలన్న జెడ్‌ఎఫ్ లక్ష్యమని తెలిపారు.



జైపాల్‌రెడ్డి తండ్రికి నివాళులు అర్పిస్తున్న కాందాడి సుదర్శన్ రెడ్డి

## సిఎం వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డికి పరామర్శ

**పేట్ బషీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమ పదించారు. సోమవారం జైపాల్ రెడ్డి నివాసంలో దశ దిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి పాల్గొని వారిని వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. రామచంద్ర రెడ్డి చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, నాగ వర్మ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**చార్మినార్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఆటో డ్రైవర్ కేతావత్ భరత్ నాయక్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ అన్నారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీ జంగమ్మెట్ రవీంద్రనాయక్ కాలనీలో ఆటో డ్రైవర్ భరత్ నాయక్ భవనం మీదకు ఎక్కి ఫ్లెక్సీ సరి చేస్తున్న సమయంలో హైటెన్షన్ విద్యుత్ తీగలు తగ లటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ సోమవారం మృతి చెందిన భరత్ నాయక్ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌ను ఖచ్చి తంగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి భరత్ నాయక్ కుటుంబానికి అన్ని విధాల సహాయాన్ని అందించి ఆదుకుంటామని ఆయన తెలిపారు.చని పోయిన భరత్ నాయక్‌కు భార్య,ముగ్గురు పిల్లలు కలరు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ గణేష్ రాథోడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ రెడ్డి, టి.అనిల్, శ్రీ శైలం గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత కావాలి

### ఉద్వేగ భరిత విద్యార్థులకు ఉచిత కౌన్సెలింగ్

### రాష్ట్ర సైకలాజికల్ అసోసియేషన్ భరోసా

**మెహిదీపట్నం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రపంచ ఆత్మహత్యల నివారణ వారోత్సవాలలో భాగంగా సూసైడ్ ప్రివెన్షన్ హెల్ప్ లైన్ లోగోను సౌత్ వెస్ట్ జోన్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.చంద్రమోహన్ సోమవారం మెహిదీపట్నం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ..క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఏ.కరీం మాట్లాడుతూ..విద్యార్థులలో ఆత్మవిశ్వాసంతోపాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మ్యాజిక్ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు మర్రిరమేష్ మాట్లాడుతూ..ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యతగా అందరు స్వీకరించాలన్నారు. మరో అతిథి అంజనామూర్తి మాట్లాడుతూ మానసిక రుగ్మతలకులోనై వారు ఆత్మహత్య తలంపులు ఉన్నపుడు ఆన్ లైన్‌లో లేదా ఫోన్ ద్వారా మానసిక నిపుణుల సేవలను ఉచితంగా పొందవచ్చని కోరారు. ఈ సదవకాశం తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. సూసైడ్ ప్రివెన్షన్ రాష్ట్ర హెల్ప్ లైన్ నెంబర్ 040 35717915 లేదా 94404 88571 నెంబర్‌లో ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఎం.ఏ.కరీం తెలిపారు.



వారోత్సవాలు హెల్ప్ లైన్ లోగో ఆవిష్కరిస్తున్న డిసిపి చంద్రమోహన్

## వినూత్నంగా సంగీతోత్సవం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, శ్రీ రాఘవేంద్ర మిషన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంగీతంతో శాంతి సామరస్యం, మానసిక శ్రేయస్సు చేకూర్చడంలో పంచభూతాల ద్వారా ఒక స్వరప్రయాణంగా రూపొందిన వినూత్న ప్రయోగాత్మకం అనంతనాదం సంగీతోత్సవమని సుప్రసిద్ధ తబల మాస్టర్ విశ్వనాథం ప్రశంసించారు. జాతీయ అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతులు సాధిస్తున్న హైదరాబాద్ నగరానికి చెందిన తెలుగుతేజం, తెలుగు విశ్వవిద్యాలయం నుండి తబల వాయిద్యంలో డిప్లొమా పూర్తిచేసిన ప్రముఖ యువ తబలకళాకారుడు ఎం.రాఘవేంద్ర సమర్పణలో రూపుదిద్దుకుంది అనంతనాదం. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి తబలా మాస్టర్ విశ్వనాథం విశిష్ట అతిథులు ప్రముఖ డాక్టర్లు చంద్రశేఖర్, కృష్ణారావు, చంద్రకాంత్, ఉమా జైశ్వాల్, పలువురు సీనియర్ పాత్రికేయులు, సీనియర్ ఆర్టిస్ట్, రాఘవేంద్రస్వామి ఉపాసకుడు ఎం.సీతారామ్ తదితరులతో కలిసి ఎం.రాఘవేంద్రను ఘనంగా సత్కరించి మున్ముందు దేశం గర్వించదగ్గ వాద్యకళాకారుడుగా పేరుప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాశీస్సులందజేశారు. అనంతనాదం ముఖ్యోద్దేశం సంగీతం కేవలం వినోదమే కాకుండా మేల్కొలుపు, శ్రావ్యత, హృదయ స్పందన కలిగించడం, లయ మనస్సును ప్రశాంత పరిస్తే నిశ్శబ్దం నిశ్చలతకు దారితీసే ధ్యానస్థలంలోకి ప్రేక్షకులను ఆహ్వానిస్తూ స్వస్థత చేకూర్చేందుకు దోహదపడుతుందని కళాకారుడు ఎం.రాఘవేంద్ర విశదీకరించారు. హృదయపూర్వక భావోద్వేగాల విడుదలను, లోతైన ప్రశాంతమైన విశ్రాంత లోకంలో ఓలలాడించి హృదయాన్ని, మనస్సును పరివర్తన చేయడం, ప్రపంచశాంతిని పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. మొట్టమొదటిసారిగా సంగీతలోకంలో పంచభూతాలైన భూమి నుండి ప్రారంభించి జలం, అగ్ని, వాయువు, ఆకాశం సాక్షిగా సాగే అనంతనాదం తబల, వేణువు, సితార్, కీబోర్డ్, స్వరగాత్రం సమ్మిళిత సంగీత స్వరాలు చివరిగా మంగళంతో సంపూర్ణమై అశేష కళాప్రేమికులను ఉర్రూతలూగించి సంగీతలోకంలో విహరింపజేసింది.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐకి అప్పగించడం సబబే : ఈటల

**కంటోన్మెంట్, సెప్టెంబరు, 1 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంభకోణాలపై సిబిఐ విచారణకు అప్పగించడం సమంజసమేనని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. సోమవారం మారేడ్‌పల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదని అర్థం చేసుకొని సిబిఐకి అప్పజెప్పి మంచి పని చేసిందని ఈటెల రాజేందర్ తెలిపారు.

### అభివృద్ధి పనులకు హౌసింగ్ సొసైటీ పాలకమండలి ఆమోదం

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న సమస్యలను అధికారుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో పూర్తిస్థాయిలో పరిష్కరించుకుంటామని జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్ అన్నారు. మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని స్థానికంగా నిర్వహించగా దాదాపు 183 మంది సభ్యులు పాల్గొన్నారు. పాలక మండలి పనులపై గత 3 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి పనులను చర్చించారు. సొసైటీ తరపున పాత బకాయిల వసూళ్లను దాదాపు రూ.75 లక్షల వరకు ఉండగా రూ.36 లక్షల వరకు వసూలు చేయటం జరిగిందని కమ్యూనిటీ హాల్‌ను సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పాలక మండలి సభ్యుల ఆమోదంతో నూతనంగా ఐదు అంతస్తుల కొత్త భవనాన్ని నిర్మించటం షాప్ నెంబర్ 11లో సొసైటీ తరపున మెడికల్ జనరల్ స్టోర్ ఏర్పాటు చేసి సొసైటీ సభ్యులకు 25 శాతం రాయితీ అవకాశం కల్పిచటం, ఫంక్షన్ హాల్ అద్దె తీసుకునే వారికి 50 శాతం రాయితీ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సీతారామయ్య, సెక్రటరీ పీఎస్ మూర్తి, కోశాధికారి రమేష్ అయ్యంగార్, కంచర్ల శ్రీనివాస్, తులసీ దాస్, రుక్మిణి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిసి బిల్లు సంబురం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. బీసీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు హర్షం ప్రకటించారు. జై కాంగ్రెస్, జై రాహుల్‌గాంధీ, జై రేవంత్‌రెడ్డి అంటూ ప్లకార్డులు పట్టుకుని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం.అరవింత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ బీసీ బిల్లుకు ఆమోదం తెలపడం ఆనందదాయం. చారిత్రాత్మకం అన్నారు. బీసీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీడి కృష్ణ, జీఎన్ కేశవ్, మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్. హరికృష్ణ, అభిషేక్ కెన్నడీ, సాయికీర్త్(బాబ్జీ), బంటారం యాదగిరిగౌడ్ జి.జగదీష్‌బాబు, జి.జయేందర్‌బాబు, ఆవుల లోకేశ్‌యాదవ్, సుదేష్, బాబురావు, బానుచందర్, నరేందర్‌యాదవ్, మజర్, సురేష్, నర్సింగ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు కాళోజీ

### మాజీ ఎంఎల్ ఏ నంద్యాల నరసింహ రెడ్డి

**చిక్కడపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ సాహిత్యానికి, సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు అని మాజీ ఎంఎల్ ఏ నంద్యాల నరసింహ రెడ్డి అన్నారు. తెలంగాణ యాసకు, భాషకు జీవంపోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు అని కొనియాడారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభలో ఎందరో మహానుభావులు మధుస్మృతులు కార్యక్రమంలో భాగంగా గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన మహా కవి కాళోజి నారాయణరాయణ సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన నంద్యాల నరసింహ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. ముఖ్యంగా స్థానిక భాషకు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని, ఇతరుల భాషను అనుకరించే బానిస భావన పోవాలని, ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లుబికుతుందని అన్నారు. కాళోజీ కవితా సంకలనం "నా గొడవ"లో ఆయన వ్రాసిన అనేక పద్యాలను ఆయన ఉటంకిస్తూ ఆయన కవితాశక్తిని, బావుకతను, పోరాట ప్రతిభను, తెలంగాణ తపనను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తుచేసుకున్నారు. అంతటి మహనీయుడు తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణమని కొనియాడారు. ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ చిరస్మరణీయులని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాళోజిలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని, ధైర్యాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి లక్కరాజు నిర్మల, సంఘసేవకురాలు యు.స్వాతి చౌదరి, ప్రముఖ వ్యాఖ్యాత పీఎంకే గాంధీ, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖలో అవినీతిని అంతమొందించాలి

### ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కార్మిక శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాజశేఖర్, హరీష్ మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే కార్మిక శాఖలో అధికారుల అవినీతి తారాస్థాయికి చేరుకుందని ఆరోపించారు. కార్మిక శాఖలో సూపరిండెంట్ స్థాయిలో పనిచేస్తున్న అధికారి ఒకే కార్యాలయంలో పనిచేస్తూ తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని అన్నారు.



శేషులత విశ్వనాథ్‌ను సత్కరిస్తున్న ఎల్వీ సుబ్రహ్మణ్యం, ప్రతిమాశశిధర్, అనిల్‌కుమార్, కళ్యాణ్‌వసంత్, విద్యాభారతి తదితరులు

## సంగీత నృత్య విద్యలు ప్రత్యేకమైనవి : ఎల్వీ సుబ్రహ్మణ్యం

**నాంపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** అన్ని విద్యల్లోకెల్లా సంగీత నృత్య విద్యలు ప్రత్యేకమైనవని, మనస్సుపెట్టి నేర్చుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ సరస్వతి సంగీత నృత్య శిక్షణాలయంలో శిక్షణ పొందిన విద్యార్థులను, గురువులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, పురస్కారాలు అందజేసి గురువు ప్రతిమను ఆయన అభినందించారు. సంస్థ 23వ వార్షికోత్సవ వేడుకలు భగవద్గీత 12 అధ్యాయపఠనంతో ప్రారంభమై భారతీయ శాస్త్రీయ సంగీత నృత్యాలతోపాటు కర్ణాటక, వాద్య సంగీత ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందుకు బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ వేదికైంది. ఈ వేడుకల్లో సంస్థ విద్యార్థినీ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా హాజరైన ప్రముఖులు ఎల్వీ సుబ్రహ్మణ్యం, డా. రమాప్రభ, సరసి, సంస్థ ప్రిన్సిపాల్ ప్రతిమా శశిధర్, అనిల్‌కుమార్, కళ్యాణ్‌వసంత్, ఫణిమాధవ్, విద్యాభారతి తదితరులు పాల్గొని ప్రముఖ సంగీత విద్వాంసురాలు, మైసూరు అవధూత దత్తపీఠం ఆస్థాన విధూషి డా. శేషులత విశ్వనాథ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ సంస్థ ప్రిన్సిపాల్ ప్రతిమా శశిధర్ గత 23 సంవత్సరాలుగా వెయ్యిమందికిపైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని, అందులో 300మంది తెలుగు విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలలో ఎంఏ సంగీతం, డిప్లొమా, సర్టిఫికెట్, సంగీత విశారద పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అంతేకాక కొందరు సంగీత పాఠశాలలను ప్రారంభించడం, వివిధ పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని వివరించారు. చివరిగా ఈనాటి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

## బిసిల పట్ల ఎవరికీ చిత్తశుద్ధి లేదు

### జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మూడు పార్టీలు బిసిల రిజర్వేషన్ల విషయంలో మోసపూరిత వైఖరి అవలంబిస్తున్నారని పలువురు బిసి మేధావులు విమర్శించారు. ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధ్యాసాధ్యాలపై సోమవారం సోమాజిగూడలో ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ.చిరంజీవులు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయంలో బిజెపి, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లు అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదట బిల్లు తేవడం తర్వాత ఆర్డినెన్స్ తేవడం, తర్వాత మళ్లి జీవో తెస్తానడం వారి అసంబద్ధ విధానాలకు ఉదాహరణలని చెప్పారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టకుండా దగా చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ బిజెపిలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని చెప్పారు. నిబంధనలు పూర్తిగా వివరించామని కానీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, చెన్న శ్రీకాంత్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ (బీపీఎఫ్) నేతలు ఎస్.దుర్గయ్యగౌడ్, చేనేత సంఘం అధ్యక్షులు, కర్నాటి మనోహర్, ఎర్రమాద వెంకన్న, డాక్టర్ అవ్వారు వేణు, బొల్లంపల్లి ఆంజనేయులు, కొండల్‌గౌడ్, బత్తిని కీర్తి లత తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి కృష్ణయ్యను కలిసిన బిసి నాయకురాలు లక్ష్మీశ్రావణి

బిసి మహిళల తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్‌జెఎఫ్ఐసిఆర్‌సి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ శ్రావణి సోమవారం విద్యానగర్ బీసీ భవన్‌లో రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యను కలిసి సత్కరించారు. ఇటీవల అసెంబ్లీలో రేవంత్ రెడ్డి,, బిసి ఉద్యమాల కోసం కృషి చేస్తున్న ఆర్. కృష్ణయ్య పాత్రను గుర్తించి ప్రస్తావించినందుకు, ఇది ప్రతి బిసి సమాజానికి గౌరవకరమైన క్షణమన్నారు. లక్ష్మీ శ్రావణి మాట్లాడుతూ ఆర్. కృష్ణయ్య దశాబ్దాలుగా బిసి సమాజ హక్కుల కోసం పోరాడుతూ, సమానత్వం, విద్య, ఉపాధి మరియు రాజకీయ హక్కుల సాధనలో అహర్నిశలు కృషి చేశారన్నారు.

## పని చేసేవారిని గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపనలు చేయటం జరిగిందన్నారు. శంకుస్థాపనలతోనే సరిపెట్టకుండా పనులను మొదలు పెట్టి వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌లో వర్షాకాలం వరదతాకిడి అధికంగా ఉంటుందని శాశ్విత పరిష్కారం పనుల కోసం రూ.10 కోట్ల వరకు నిధులు అవసరమని ముఖ్యమంత్రితో మాట్లాడి ఆ పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రజా పాలనలో ప్రజలకు రేషన్‌కార్డులు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల కోసం రూ.12 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందని అయితే బీఆర్ఎస్ మాత్రం ఖజానాను ఖాళీ చేశారని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్షల కోట్లు దోచేశారని అన్నారు. ప్రజలు పనిచేసేవారికే గుర్తించి ఓటు వేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి తాము అన్నివేళల అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్, సర్కిల్ 19 డీసీ రజనీకాంత్‌రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలే హజారుద్దీన్, నవీన్‌యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానీ శంకర్, తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి రామిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్ట్

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** వాకింగ్ కోసం వెళ్లిన మహిళను బెదిరించి బంగారు పుస్తెలతాడు, చెవి కమ్మలు దోపిడి చేసిన నలుగురు నిందితులను రాచకొండ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యూనాగోల్‌లో నివసించే చిర్ర ప్రవీణ(42) అనే మహిళ ఈనెల 29వ తేదిన ఉదయం తన భర్త రామకృష్ణారెడ్డితో కలిసి వాకింగ్ చేసేందుకు ఉప్పల్ భగాయత్‌కు వచ్చింది. భగాయత్‌లో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అమె మెడలో ఉన్న నగలు బెదిరించి ఎత్తుకెళ్లారు. కాగా సోమవారం ఉదయం ఉప్పల్ శిల్పారామం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ఒకరు పట్టుబడ్డారు. అతనిని ప్రశ్నించగా మరో ముగ్గురితో కలిసి నేరానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు. వీరిలో పాత నేరస్థుడు గోరెంట్ల గ్రామం, నూతనకల్ మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన బైక్ మెకానిక్ గునిగంటి మహేష్ నాగరాజు అలియాస్ నాగ అలియాస్ బోటి(29తోపాటు, మర్రిపెడ గ్రామం, మర్రిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బషియోపంగు వీరబాబు(25), మానస గార్డెన్, చంపాపేటలో నివసించే చంద్రయ్య(25), సాయినగర్‌కు చెందిన పాండ్లవత్ లింగం(26), నాగోల్‌కు చెందిన కొండ్ర హరీష్ (28)లు ఉన్నట్లు తెలిపారు. బాధితురాలు విడిగా నడుస్తుండగా, ఉదయం 08:40 గంటల ప్రాంతంలో నిందితులు ఆమెను చెట్లలోకి లాగి, ఆమె గొంతును పట్టుకుని, ఆమె బంగారు గొలుసు (పుస్తెలతాడు 26 గ్రాములు) మరియు బంగారు చెవిపోగులు (3 గ్రాములు) లాక్కున్నట్లు తెలిపారు. నిందితులు పారిపోయే ముందు ఆమె ఐఫోన్ 15 ను సమీపంలోని కాలువలోకి విసిరివేశారని చెప్పారు. వీరి వద్ద నుంచి 30 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్, 4 సెల్ ఫోన్లు మొత్తం విలువ రూ.4,50లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రధాన నిందితులు గుణిగంటి మహేష్, ఐదు నెలల క్రితం చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించగా ఇటీవలే విడుదలయ్యాడని తెలిపారు. తిరిగి ముగ్గురు సహచరులతో కలిసి నేరాలు చేయడానికి ముందస్తు ప్రణాళిక వేసుకున్నారని, పార్కులను సందర్శించి ఒంటరి మహిళా నడకదారులను గుర్తిస్తారని తెలిపారు. పరిసరాలు స్పష్టంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, అతను అకస్మాత్తుగా బాధితురాలిపై దాడి చేసి వారి ఆభరణాలను, ముఖ్యంగా బంగారు గొలుసులు లేదా పుస్తెలతాడును లాక్కుని వెళుతారని తెలిపారు. దొంగిలించబడిన ఆస్తిని నిందితులందరికీ పంచుకున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, మల్కాజిగిరి జోన్ డిసిపి పి.వి పద్మజ పర్యవేక్షణలో సీసీఎస్ డీసీపీ అరవింద్‌బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, అడిషనల్ డిసిపి ఎన్ వెంకటరమణ, మల్కాజిగిరి ఎసిపి ఎస్.చక్రపాణి, ఉప్పల్ క్రైం ఇన్‌స్పెక్టర్ వై.రామలింగారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## హాస్టల్ భవన యజమానులపై దాడి కేసులో ఐదుగురి అరెస్టు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** గచ్చిబౌలిలో హాస్టల్ భవన యజమానుల మీద రెచ్చిపోయి దాడి చేసిన ప్రైవేటు హాస్టల్ నిర్వాహకులు, వారి అనుచరులు 6గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివాదానికి కారణమైన ప్రధాన నిందితుడు, హైటెక్‌సిటీ ప్రైవేటు హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి పరారీలో ఉన్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి ఇంధిరానగర్‌లోని కోదూరు మాన్షన్ అనే భవనంలో ఉన్న 20 ప్లాట్లను అమర్‌నాథ్ రెడ్డి అనే వ్యక్తి 2016లో లీజుకు తీసుకొని ఎవర్ గ్రీన్ స్టే పేరుతో ప్రైవేటు హాస్టల్ నిర్వహిస్తున్నాడు. లీజు గడువు 2020లో ముగియగా, గత ఐదేళ్లుగా అద్దె చెల్లించకుండా, ప్లాట్లు ఖాళీ చేయకుండా యజమానులను అమర్‌నాథ్ రెడ్డి వేదించసాగాడు. దీంతో యజమానులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు హాస్టల్‌ను ఖాళీ చేయించాలని తీర్పు ఇచ్చింది. ఈమేరకు ఆగస్టు 25వ తేదీన ప్లాట్ల యజమానులు, అడ్వకేటు, కోర్టు సిబ్బందితో కలిసి హాస్టల్ ఖాళీ చేయించేందుకు రాగా, అమర్‌నాథ్‌రెడ్డి, మరికొంతమంది హాస్టల్ నిర్వాహకులు, అనుచరులతో దాడి చేశాడు. ఈ దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. దామ వెంకట్రావు(40), పాలకొనలు వెంకట సుబ్బిరామిరెడ్డి(55), వెన్నం సూర్యవర్ధన్(40), కాకు మధుసూధన్(30), ఎన్.రాఘవేందర్(20), తానికొండ గోపిక్రిష్ణ(25)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దాడికి కారణమైన ప్రధాన నిందితుడు పి.అమర్‌నాథ్ రెడ్డి పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

## పేదలకు రేషన్ కిట్లు పంపిణీ

**చార్మినార్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** పాతబస్తీలోని దూద్‌బౌలి ప్రాంతానికి చెందిన నూట ఐదు మంది సభ్యులు కలిసి జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ అసియేషన్ (జేవీహెచ్‌ఎఫ్)గా ఏర్పడి శ్రీ వినాయక ఉత్సవాలు సందర్భంగా నిరు పేదలకు ఉపయోగం కలిగే మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 25 మంది విద్యార్దులకు 25 వేల రూపాయలు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. వైద్యం కోసం ఇద్దరు నిరు పేదలకు ఒక్కొక్కరికి 50 వేల రూపాలయ చొప్పున లక్ష రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించారు. జేవీహెచ్‌ఎఫ్ సభ్యులు కలిసి రెండు దేవాలయాలకు 90 వేల రూపాయలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

## 27 కృత్రిమ కొలనులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు 125 జెసిబిలు, 102 మినీ టిప్పర్‌లు ఉపయోగించి 3000 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరించి డంప్ యార్డుకు తరలించామని తెలిపారు. అలాగే గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 39 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే నిమజ్జనం జరిగే ప్రదేశాలతో పాటు ఊరేగింపు జరిగే మార్గంలో మొత్తం 56,187 టెంపరరీ లైటింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మూడు షిఫ్టులలో పని చేసేలా అంబులెన్స్‌లతో సహా 7 మెడికల్ క్యాంపులను సిద్ధంగా ఉంచామన్నారు. రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఇప్పటివరకు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 90 శాతంకు పైగా గుంతలను పూడ్చివేశామన్నారు.. వర్షాలతో దెబ్బతిన్న మిగతా గుంతలను ఇంజనీరింగ్ విభాగం పూడ్చుతుందన్నారు.

## ప్రయాణీకుల సహనానికి పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉండటతో గంటల కొద్ది ట్రాఫిక్ వలయంలో చిక్కుకోవాల్సి వచ్చిందని వాహనదారులు మండిపడుతున్నారు. అలాగే పలు రూట్లల్లో రోడ్లపై డివైడర్లు లేకపోవడంతో వాహనదారులు ఇష్టారీతినా వాహనాలు నడపడం(రాంగ్ రూట్) వలన ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుంది. ట్రాఫిక్ డైవర్షన్స్ అమలు చేసిన ఉన్నతాధికారులు ముందస్తుగా ఆయా రూట్లను పరిశీలించి వాహనాల రద్దీకి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ట్రాఫిక్ పోలీసుల జాడ లేదయా!**

వాహనదారులను ట్రాఫిక్ వలయం నుంచి రక్షించే ట్రాఫిక్ సిబ్బంది ప్రస్తుతం కనబడకుండా పోయారని వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. సాధారణ రోజుల్లో కేవలం చలాన్లకు సంబంధించిన ఫోటోలు తీయడానికి పరిమితమైన సిబ్బంది.. ప్రస్తుతం డైవర్షన్ చేయబడిన రూట్లలో పూర్తిగా కనబడటం లేదని మండిపడుతున్నారు. ఇరుకైన రోడ్లు, పట్టించుకునే నాథుడే లేక వాహనదారులు ప్రత్యక్ష నరకం చూస్తున్నారనే చెప్పాలి. వాహనదారులను ట్రాఫిక్ తిప్పల నుంచి కాపాడే సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు వెళ్లే మార్గాల్లో మాత్రమే డ్యూటీ చేస్తున్నారని ఎద్దేవా చేస్తున్నారు.

**ఆంక్షల నడుమ అగచాట్లు**

కర్బలా మైదాన్ నుంచి వచ్చే ట్రాఫిక్ అప్పర్ ట్యాంక్ బండ్ వైపు అనుమతించడం లేదు. లిబర్టీ, ఖైరతాబాద్ వైపు వెళ్లాలనుకునేవారు కవాడిగూడ క్రాస్‌రోడ్డు, డీబీఆర్ మిల్స్, వార్త లేన్, బండమైసమ్మ, ధర్నాచౌక్, ఇందిరాపార్క్ ఎక్స్ రోడ్, రామకృష్ణ మఠం, కట్టమైసమ్మ జంక్షన్, అంబేద్కర్ విగ్రహం, తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఇక్బాల్ మినార్ వైపు వెళ్లవచ్చు. ట్యాంక్‌బండ్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లాలనుకునేవారు రాణిగంజ్, మినిస్టర్ రోడ్, బేగంపేట్‌ల నుంచి వెళ్లవచ్చు. పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లే సాధారణ ట్రాఫిక్‌ను నిరంకారి, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్, ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. అంబేద్కర్ విగ్రహం నుంచి వచ్చే ట్రాఫిక్ ఎన్టీఆర్ మార్గ్ వైపు అనుమతించడం లేదు. ఇక్బాల్ మినార్ వైపు వెళ్లాలి. ఇక్బాల్ మినార్ నుంచి సికింద్రాబాద్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ట్యాంక్‌బండ్ వైపు అనుమతించడం లేదు. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు. బుద్ధభవన్ నుంచి వచ్చే సాధారణ ట్రాఫిక్‌ను నెక్లెస్ రోడ్డు వైపు అనుమతించడం లేదని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్ పేర్కొన్నారు.

## వాటీజ్ దిస్ డర్టీ

(మొదటి పేజీ తరువాయి)

సిడిపివోలు, సూపర్వైజర్లు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ ప్రేమ్ కుమార్, సిడిపిఓ పుష్ప, భారతీరత్నం, టీచర్లు చంద్రకళ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

### రహదారి మధ్యలో రెయిలింగ్ తొలగింపు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన రెయిలింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. మధురానగర్ కాలనీలో వరద కాలువకు పైకప్పు ఏర్పాటు చేసి గతంలోనే బాక్స్ డ్రెయిన్‌గా నిర్మించారు. కాలువపై ఉన్న వాక్స్ డ్రెయిన్ చోట రెయిలింగ్‌లు ఏర్పాటు చేశారు. రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయంటూ కొందరు స్థానికులు ఫిర్యాదు చేశారు.


IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM-VII ADDL. JMFC AT : HAYATH NAGAR, RANGA REDDY DISTRICT.
OS NO. 696 OF 2025
BETWEEN:
Smt. Yella Manjula & ors ...PLAINTIFFS
AND
All Concerned and ors ....DEFENDANTS
To
All concerned
Whereas the plaintiff herein have filed the above suit for declaration of legal heirs for the suit schedule property. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall, he accompanied by some person able to answer all such questions on the day of 17-09-2025 at 10:30 a.m. to answer the claim and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you be your defence. Take notice that in default of your appearance, the suit will be heard and determined in your absence.
SCHEDULE OF PROPERTY
All that open All that open Plot No.25, admeasuring 133 Sq.Yards or 111.20 Sq. Mtrs., in Survey Nos.40 (east part) comprising of Survey Nos. 40/ఈ,అ, 40/ఈ,ఆ, 40/ఈ,ఇ, 40/ఈ,ఈ, 40/ఈ,ఉ, 40/ఈ,ఊ, 40/ఈ,ఎ, 40/ఈ,ఏ, 40/ఈ,ఐ, 40/ఈ,ఈ, 40/ఈ,ఉ,అ, 40/ఈ,ఉ,ఇ, 40/ఈ,ఊ,అ, situated at Surmaiguda village, Abdulla purmet Mandal, Ranga Reddy District under Laskharguda Gramapanchayath, under Registration Sub-District, Abdulla purmet, Ranga Reddy District and bounded as follows: NORTH: Plot No.26, SOUTH: Plot No.24, EAST: Plot No.55, WEST: 30" Wide Road.
// BY ORDER OF THE COURT //
Sd/- V. Ram Reddy
Advocate
Champapet, Hyderabad
Phone No. 9848037804

IN THE COURT OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.
O.S.No. 373 OF 2025
BETWEEN:
1). Smt Jakka Agamma and others ...Plaintiffs
And
1). The Tahsildar, Saidabad Mandal &
2). All Concerned ...Defendants
Whereas, the above Plaintiffs have filed Suit for declaration to declare the Plaintiffs as Legal Heirs to the below mentioned schedule properties.
In the above Suit, all concerned are hereby summoned to appear in this court in person or by an advocate on 15-9-2025 at 10:30 A.M, before this Hon'ble court and put their objection, if any.
Take notice that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined on merits.
SCHEDULE OF PROPERTY
All that the commercial Building with municipal bearing no 17-1-383/97/1, admeasuring 204.5 Yds (out of 318.5 Sq Yds), with cellar + one shutter, towards the Vinay Nagar colony Road facing and Three Mulgies / Shutters (out of which two shutters are facing Santoshnagar Main road and one shutter is facing Santoshnagar Main road & Vinaynagar Colony road) in the Ground Floor + 2800 sft in I Floor + 2800 sft in II Floor, R.C.C, situated at Vinay Nagar colony, Saidabad, Hyderabad, Telangana and bounded by
NORTH : 40 FEET VINAYNAGAR COLONY ROAD
SOUTH : PLOT NO 97/2
EAST : PLOT NO 97/3
WEST : 80' WIDE ROAD
// BY ORDER OF THE COURT //
Sd/- R Gopinnaathh
Advocate
Plot No.22 H.No.9-58, Sri Gayatri Nagar, Jellalguda, Hyderabad-500097.

PUBLIC NOTICE
The General Public is hereby informed that my clients 1) Smt. PUNERIYA NEERAJ W/o: Puneriya Devender Kumar, 2) Smt. NIVRITHA PUNERIYA W/o: Kushal Kumar Puneriya and 3) Smt. PUNERIYA KRISHIKA W/o: Puneriya Vikas Kumar, All are R/o: Secunderabad, have entered into AGREEMENT OF SALE and paid substantial amount towards part sale consideration with respect to purchase all that the property bearing New S.C.B.No:4-14-184, on Plot.No:42, in Sy.No:13, 14, 24 & 25 (Part) land admeasuring 223.33 Sq.Yards or 186.73 Sq.Mts, with built up area of 100 Sft (A.C.C) in the ground floor situated at Laxminagar Co-Operative Housing Society Limited, Laxminagar, Picket, Secunderabad Cantonment (PTIN. No: PTO4F 15220238) and bounded within the following boundaries NORTH By:30' Wide Colony Road, SOUTH By:House On Plot.No:41 EAST By: 30' Wide Colony Road, WEST By: Laxminagar Colony from its lawful owner Smt. GANGA LAXMI SUDHA W/o: Ganga Ramchander
Any person having or claiming any rights interest claim demand or benefit what so ever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession lease, license, tenancy, lis-pendens, lien, charge, maintains, easement or under any agreement or power of attorney what so ever or otherwise how so ever is hereby requested to notify the same in writing with documentary proof thereof the undersigned at the address as mentioned below within 2 days from the date hereof, failing which it shall be construed that either there is no claim demand rights or interest what so ever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intent and purposes and sale shall be completed.
Suresh Jain M.com., LL.M, PGDT, PGDCS
ADVOCATE & NOTARY
8-3-254, Market Street, Opp. Market P.S., Secunderabad-03. Cell No: 9885024004.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 1069 OF 2025
BETWEEN:
1) Smt. K. Anuradha, W/o. Late Sri K. Lakshminath,
2) Sri K. Ravi Kumar, S/o. Late Sri K. Lakshminath,
3) Smt. K. Gayathri Devi, D/o. Late Sri K. Lakshminath,
Plaintiffs No. 1 to3 all are R/o. H. No. 3-4-526/28, Flat No. 302, ARK Nivas, Near Reddy WomensCollege, Barkatpura, Hyderabad-500027. ...PLAINTIFFS
AND
1) The Tahasildar Office, Himayathnagar, Hyderabad.
2) All Concerned ...Defendant Nos. 1 & 2
Whereas the Plaintiffs above named field the case against the Defendants herein under to declare the Plaintiffs as the Legal Heir of the Deceased Late Sri K. Lakshminath, S/o. K. Radhakrishna Rao who died intestate on 09/07/2012 at Nizams Institute of Medical Science, Hyderabad., and their residence at H. No. 3-4-526/28, Flat No. 302, ARK Nivas, Near Reddy WomensCollege, Barkatpura, Hyderabad District., and the same was posted to 28/10/2025. The "ALL CONCERN" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.
//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. JAKKULA VIJAY KUMAR, Advocates,
O/o. Flat No. 203, 2nd Floor, D. No 1-424 to 426, Sai Plaza, Union Bank of India Building, Mettuguda, Secunderabad – 500017. Cell No. 9908398888.
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, CUM VI ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS; AT :: L.B NAGAR
O.S. NO.1053 OF 2025
BETWEEN:-
Madambathel siva sankaran & Other ...PLAINTIFFS
AND
The Tahsildhar -Ghatkesar & others ...DEFENDANTS
TO,
ALL CONCERNED ....DEFENDANTS
NOTICE
That the above-named plaintiffs have filed the above said suit for declaration of legal heirs of deceased Gopal Vasantha Kumari died intestate on 29/10/2024 due to ill health by leaving behind the Plaintiff as her Legal Heirs as the above suit is pending before this in the court of the hon'ble addl junior civil judge, cum vi addl judicial magistrate of first class AT : L.B NAGAR at in the court of the Hon'ble III Junior Civil Judge, City Civil Courts, at Hyderabad, and the said matter is posted on 18/09/2025. If any person/persons are having any claim or objection, then they may appear before the above said Hon'ble court on the said date at 10:30 AM either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE HON'BLE COURT //
MB DEVI PRIYA
B.Ed, B.Com., LL.B
ADVOCATE
Address for Service:
H No 29-1433/3/1, Kakatiya Nagar Neredmet Secenderabad.
Pin Code: 500 056
Telangana - India

IN THE COURT OF THE HON'BLE I PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY AT L B NAGAR
O.S. No. 530 OF 2025
BETWEEN:
1. Smt. Chandragiri Premavathi W/o. Late. Chandragiri Madhu Ranand,
2. Chandragiri Rusheel S/o. Late. Chandragiri Madhu Ranand,
3. Chandragiri Mithil S/o. Late. Chandragiri Madhu Ranand,
All are residents of H. No. 14-181, Sainagar, Phase II, Near Hanuman Temple, Badangpet, Hyderabad-500058 ..PLAINTIFFS
AND
1. THE TAHSILDAR, Balapur Mandal, Ranga Reddy Dist.
2. ALL CONCERNED. ..DEFENDANTS
To,
The Defendant No-2
ALL Concerned
Sir/Madam
Please take notice that the Plaintiff herein has filed the above Suit for Declaration of Plaintiffs are only Legal Heirs of the deceased husband Late Chandragiri Madhu Ranand DT. 15-07-2021 at residence, Badangpet, Hyderabad-500058, for their legal status purpose only. The above said case is posted to 13-10-2025 at 10.30 am in the above Court. If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents failing which the case will be heard and decided on merits in your absence.
(By order of the Hon'ble Court)
GANJI SAI KUMAR, Advocate
Off. #12-1-1640/1, Shanthinagar, North Lalaguda, Secunderabad-500017
Cell No: 9666288080

## వనస్థలిపురం డివిజన్ బిజెపి నూతన కమిటీ ఏర్పాటు

**వనస్థలిపురం. సెప్టెంబర్.1.ప్రభాతవార్త**

వనస్థలిపురం డివిజన్ బి.జె.పి. నూతన కమిటీని డివిజన్ బి.జె.పి.అధ్యక్షుడు కాటం క్రాంతి గౌడ్ సోమవారం ప్రకటించారు. వనస్థలిపురం డివిజన్ బి.జె.పి. ఉపాధ్యక్షులు గా గణపురం రామాంజనేయులు గౌడ్, దానోజు దయాకర్ చారి,బొడ్డుపల్లి వెంకటేష్ ,కొత్త అభి నందన్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు ఆది నర్సింహారావు,అరుణ్ కుమార్ జోగి,చీల రోజా గుప్తా,కార్యదర్శులు గా పొరెడ్డి రాంరెడ్డి,బంటు అశోక్ ,గోపి నాయక్,పురం రక్షిత్ రెడ్డి,కోశాధికారిగా అశోక్ వా2గ్ మోడే,ఓ.బి.సి.మోర్చా అధ్యక్షుడు గా కుంచ అనిల్ కుమార్ గౌడ్,యువమోర్చా అధ్యక్షుడు గా నీళ్ల హరి చరణ్ గౌడ్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా క్రాంతిగౌడ్ మాట్లాడుతూ పార్టీ కి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## సీనియర్ సిటిజన్స్ భవనం అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి


సీనియర్ సిటిజన్స్ సమావేశంలో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

**వనస్థలిపురం. సెప్టెంబర్.1.ప్రభాతవార్త.**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు.సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్ భవనముకు నూతన లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, పెయింటింగ్స్ వేయించాలని సభ్యులు కార్పొరేటర్ని కోరారు. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇచ్చారు. జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబశివరావు, కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామచంద్ర మిషన్ యోగ ద్వీ. శివప్రసాద్, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, కృష్ణ, చంద్రశేఖర్, మరియు కాలనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, శ్రీధర్, సుధీర్ మరియు తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఇన్స్పెక్టర్ మహేష్


గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్.

**వనస్థలిపురం. సెప్టెంబర్.1.ప్రభాతవార్త**

ఆటోనగర్ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటోనగర్ కార్యాలయంలో ప్రతిష్టించిన మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వనస్థలిపురం ఇన్స్పెక్టర్ టీ. మహేష్ ,అడ్మిన్ ఎస్.ఐ గిరీష్ కుమార్ లు విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమాలలో అసోసియేషన్ అధ్యక్షులు ఎండి సలావుద్దీన్( సలీం) ప్రధాన కార్యదర్శి కే. శ్రీధర్ రెడ్డి, కే కరుణాకర్ రెడ్డి, బి రాధాకృష్ణ, జి బాల్రెడ్డి, ఆర్ స్వామి, శనిగల కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, జంగారెడ్డి, మోహన్ రెడ్డి ,శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## వినియోగంలోకి ప్రశాంత్ విహార్ థీమ్ పార్క్



**నేరేడ్మెట్, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**

కౌకూర్లోని ప్రశాంత్ విహార్ కాలనీలో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న థీమ్ పార్క్ ఇప్పుడు ప్రజల వినియోగంలోకి వచ్చిందని అల్వాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు తుడిమెళ్ళ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 లక్షల వ్యయంతో పార్క్లో ప్లాంటేషన్ పనులు ప్రారంభించగా, స్థానికులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు రూ.75 లక్షల వ్యయంతో ఈ థీమ్ పార్క్ నిర్మాణానికి శాసనమండలి ఆమోదం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అధికారులు వాకింగ్ ట్రాక్ లోని బురద తొలగించి మొరం మట్టి వేసి, పార్క్ను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దితే ప్రజలు మరింతగా ఉపయోగించుకోగలరు" అని సూచించారు.పార్క్ ప్రారంభంతో కాలనీ సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత ఆనందం వ్యక్తం చేశారు. పార్క్ అభివృద్ధికి సహకరించిన 133వ డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురునాథం, తివారి, రామకృష్ణ, ధర్మారెడ్డి, సుబేదార్ యాదవ్, సమ్రాట్, మాధుకర్, సాయి, కాశి బాబు, జగదీశ్, లక్ష్మీకాంత్, రాజన్న, ప్రభాకర్, శివరాజ్, ప్రవీణ్, కిరణ్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్లో లంబోదరుడికి చిన్నారుల పూజలు



**సైదాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి సోమవారం ఫస్ట్ క్రై ఇంటెలిటాట్స్ ప్రి స్కూల్లో చదివే చిన్నారులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. లంబోదరుడి మండపానికి చేరుకున్న చిన్నారులు గణనాయుడి విగ్రహాన్ని చూస్తూ ఆనందపరవశులయ్యారు. అనంతరం చిన్నారులచే పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాలకృష్ణ, ఫస్ట్ క్రై ఇంటెలిటాట్స్ ప్రి స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి పాల్గొన్నారు.

## పాత భవనాల పునాదులు కొత్త అంతస్తుల భారాన్ని మోయగలవా?

-పాత ఇళ్లపై మేడలు
-మున్సిపల్ ఆదాయానికి గండి
-అధికారుల నిర్లక్ష్యంపై పలు అనుమానాలు!
-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా విచ్చల విడిగా కొనసాగుతోంది. కొందరు అధికారులు, సిబ్బంది అండదండలతో నిబంధనలకు పాతర వేస్తూ పాత ఇళ్లపై అదనపు అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. "మేడ మీద మేడ కడుతున్నా... అనుమతులు ఎక్క?" అని ప్రశ్నించినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ దందా వల్ల ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ డివిజన్లో ఉన్న సైనిక్ విహార్ రోడ్డు నెంబరు 5, ప్రశాంత్ నగర్ సిరిపురి కాలనీరోడ్, ద్వారకా మయి కాలనీ వంటి ప్రాంతాలలో యథేచ్ఛగా పాతింటిపై కొత్తగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. సైనిక్ విహార్, ప్రశాంత్ నగర్ సిరిపురి కాలనీ రోడ్డులో ఒక పాత ఇంటిపై ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా రెండు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తుండటం అధికారుల పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది. అదేవిధంగా, ద్వారకమయి కాలనీలో కూడా పాత భవనాలపై కొత్తగా అదనపు అంతస్తులను యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. ఇందుకు అధికారుల నిర్లక్ష్యం మాత్రమే కాకుండా కొందరు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని అనుమతులతో నిర్మాణాలు చేపడుతున్న వారిని చిన్న చిన్న కారణాలతో వేధించే అధికారులు, ఇలా నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పటిష్టత ప్రమాణాలు పాటించకుండా కడుతున్న నిర్మాణాలను చూసీచూడనట్లు వదిలేయడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత భవనాల పునాదులు కొత్త అంతస్తుల భారాన్ని మోయగలవా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి స్ట్రక్చరల్ ఇంజనీర్ పర్యవేక్షణ లేకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కడుతున్న ఈ భవనాల వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినాసరే, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి, మల్కాజిగిరి సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై, యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అష్టోత్తర శత కలసాభిషేకం

**మలక్ పేట , సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని గౌరవాధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ అమేటి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసారాంబాగ్ లోని అసోసియేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు అష్టోత్తర శత కలసాభిషేకం, ఏకాదశ వర్ణ కోటి పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కలసాన్ని వేలం వేయగా కేశంపేట ఐశ్వర్య రైస్ మిల్స్ నిర్వాహకులు నరేందర్ రూ. 86 వేలకు కలశాన్ని దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ప్రతిరోజు పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా సెప్టెంబర్ 3వ తేదీ బుధవారం రోజున గణపతి మూలా మంత్ర హోమం, లక్ష్మీ కుబేర పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కావున భక్తుల అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడిశెట్టి నవీన్ కుమార్, తోట వెంకయ్య, ఉరే శ్రీనివాస్, పాల మధుసూదన్, బచ్చు నిర్మలేష్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆగిరు రవికుమార్ గుప్త, మంచికంటి రామచంద్రయ్య, సంయుక్త కార్యదర్శులు ఆకుతోట జగన్ , ఆలంపల్లి శ్రీనివాస్ ,గౌత వివేకనంద్ గుప్తా, గార్లపాటి గణేష్, మలిపెద్ది శ్రీనివాస్, కోశాధికారి నరేష్ కుమార్ గోయల్, గణేష్ ఉత్సవ సమితి గౌరవ చైర్మన్ ఊరే లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి వేముల శ్రీధర్, కోశాధికారి మిట్టపల్లి అంజయ్య, గౌరవ సలహాదారులు మోటుకూరి శ్రీనివాస్, ఉత్సవ సమితి మాజీ చైర్మన్ వరగంటి జయరాములు, మేనేజర్ రామారావు, సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.


గణేష్ మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో రూ.86 వేలకు కలశాన్ని దక్కించుకున్న నరేందర్ దంపతులు, చిత్రంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆమేటి శ్రీనివాస్,

## నిమజ్జనం సజావుగా జరిగేలా అధికార యంత్రాంగం చూడాలి

**సరూర్నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే గణేష్ నిమజ్జనోత్సవాల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేటట్లు అధికార యంత్రాంగం చూడాలని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో వినాయక విగ్రహ నిమజ్జనాలు జరిగే పెద్ద చెరువును సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వెంకట్రామ్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆమె చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా నిమజ్జనం కోసం అందుబాటులో ఉంచిన క్రేన్ను విగ్రహాలను నిమజ్జనం చేయడానికి నిర్ణయించిన ప్రదేశాల పరిశీలన జరిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా నిర్దేశిత చెరువుల వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవాల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి, కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, అగ్నిమాపక, ఇరిగేషన్, ఫారెస్ట్ తదితర విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఊరేగింపులు, నిమజ్జన సమయాల్లో అప్రమత్తత అవసరమని సబితారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా చెరువుల వద్ద గజ ఈతగాళ్ళను కూడా అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు. పారిశుద్ధ్యంపై కూడా సంబంధిత అధికారులు దృష్టిసారించాలని అన్నారు. బాధ్యత గల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ నిమజ్జనోత్సవాలు పూర్తయ్యే వరకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని సబితారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు జల్పల్లి మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి షేక్ అఫ్జల్, నాయకులు శంకర్, యాహ్యా, సూరెడ్డి సత్తిరెడ్డి, సూరెడ్డి గోపాల్రెడ్డి, యాంజాల అర్జున్, సయీద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.


జల్పల్లి పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

## బాలాపూర్ గణేషునికి ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్రెడ్డి పూజలు


బాలాపూర్ గణేషునికి హారతినిస్తున్న ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్రెడ్డి, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డిలు

**సరూర్నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలంలో ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణేషుడిని సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్రెడ్డి దర్శించుకున్నారు. టియుఎఫ్ఐడిసి ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి బాలాపూర్కు వచ్చిన ఆయనకు స్థానికురాలైన బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనా మండపంలో కొలువు దీరిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చల్లా వంశీచందర్రెడ్డి, చల్లా నర్సింహారెడ్డిలను సన్మానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్రెడ్డి వారికి ప్రత్యేక మినీ లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్రెడ్డి, మాజీ వార్డు మెం బర్ కళ్లెం ఎల్లారెడ్డిలతో పాటు ఇక్కె శ్రీనివాస్, తూళ్ళ నరహరిగౌడ్, సంరెడ్డి ప్రభాకర్రెడ్డి, చిగిరింత దయా సాగర్రెడ్డి పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన టిపిసిసి కార్యదర్శి అమరేందర్రెడ్డి


బాలాపూర్ వినాయక మండపాలను సందర్శించి పూజలు చేసిన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్రెడ్డి

**సరూర్నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గ్రామంలో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించిన టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్రెడ్డి వినాయకులకు పూజలు నిర్వహించారు. గ్రామ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో, శివ గణేష్ యూత్ అసోసియేషన్, శ్రీరామ యువజన సంఘం, రామ సీత అసోసియేషన్ల ఆధ్వర్యాల్లో వేర్వేరు చోట్ల ప్రతిష్టించిన వినాయకులకు పూజలు చేసిన అమరేందర్రెడ్డి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నేత, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు వంగేటి మధుసూదన్రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకుంటున్న మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, టెలిఫోన్ కాలనీ ప్రతినిధులు

**బోడుప్పల్ సెప్టెంబర్1 ప్రభాతవార్త ;**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ,టెలిఫోన్ కాలనీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెలిఫోన్ కాలనీ 60 ఫీట్ రోడ్లో ఉచిత వైద్య శిబిరాన్ని బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వజ్ర హాస్పిటల్ డాక్టర్ ప్రకాష్ జనరల్ ఫిజీషియన్ ఆర్థోపెడిక్ , ఫిజియోథెరపీ సేవలు , శ్రాన్వి దయాగ్నోసిస్ సర్వీసెస్ చైర్మన్ సతీష్ రాజు దయాగ్నోసిస్ సేవలు ఉచిత మందుల పంపిణీ చేశారు. డాక్టర్ అనుస్ డెంటల్ అండ్ కాస్మటిక్ ఫ్రీ డెంటల్ చెక్ అప్ చేసినారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో టెలిఫోన్ కాలనీ వాసులే కాకుండా చుట్టుపక్కల కాలనీ వాసులకు ఉచితంగా చికిత్స చేసినారు.ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏ ప్రభాకర్ రెడ్డి , బి మహేందర్, బి ధర్మేందర్ రెడ్డి , జి రమేష్ గౌడ్, ఆర్మీ వెంకటేష్, రుద్రారం గిరి, బి రమేష్ గౌడ్ ,కె వెంకట్ రెడ్డి ,బానుమూర్తి, విట్టల్, కె నరసింహ, పి బాలరాజ్ , గాజుల శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి , రామ్ చందర్, రాజశేఖర్ , పి శేఖర్ గౌడ్ , వెల్డింగ్ రాజు, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,టెలిఫోన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన పీర్ సింగ్ : ప్రాజెక్ట్స్ ఇఇ గోపాల్


ఇఇ పీర్ సింగ్ ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న ప్రాజెక్ట్ ఇఇ గోపాల్, చిత్రంలో ఏఇలు మల్లికార్జున్, వెంకన్న తదితరులు

**మలక్ పేట , సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మలక్ పేట సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిర్ సింగ్ ఉత్తమ సేవలు అందించారని గ్రేటర్ హైదరాబాద్ ప్రాజెక్ట్స్ ఇఇ గోపాల్ పేర్కొన్నారు. మలక్ పేట సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన పిర్ సింగ్ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా మలక్ పేట అజం పురాలోని ఆయన కార్యాలయంలో లో పిర్ సింగ్ ను ప్రాజెక్ట్ ఇఇ గోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఇ గా విధులు నిర్వహించిన పీర్ సింగ్ మలక్ పేట సర్కిల్ పరిదిలో అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఇలు మల్లికార్జున్, వెంకన్న పాల్గొన్నారు.

## మలక్ పేట బదిర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు


బధిర విద్యార్థులతో ట్రైని ఐపీఎస్ అధికారులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

మలక్ పేట లోని బదిరుల ఆశ్రమ పాఠశాలను ట్రైనీ ఐపీఎస్ అధికారులు సందర్శించారు. జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 40 మంది ఐపీఎస్ అధికారులు ఆశ్రమ పాఠశాలకు విచ్చేయగా ఆశ్రమ పాఠశాల నిర్వాహకురాలు వి. జానకి పాఠశాలలో కొనసాగుతున్న ప్రత్యేక విద్యాబోధన అంశాలు, సైగల భాష, పద్ధతులు తదితర అంశాల గురించి వారికి వివరించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర చట్టాల గురించి సంస్థ కార్యదర్శి బాలకృష్ణారెడ్డి తెలియజేశారు. అనంతరం ట్రైనీ ఐపీఎస్ అధికారులు ఆశ్రమ పాఠశాల చిన్నారులకు చిరు కానుకలను అందజేసి ఆత్మస్థైర్యం నింపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. బదిరుల ఆశ్రమ పాఠశాల సంస్థ ఫిన్ అందిస్తున్న సేవలను అకాడమీ సహాయ సంచాలకులు సాయి చరణ్ తేజస్వి ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి,సిబ్బంది అనిత్ సుధాకర్ వర్మ శివా పాల్గొన్నారు.

## గణనాథుడికి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ పూజలు


పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్, ఆస్మాన్ఘడ్, శంకేశ్వర్ బజార్, సాయిగంగా కాలనీ, న్యూ సైదాబాద్ కాలనీ, ప్రెస్ కాలనీ, స్టార్ షెల్టర్ అపార్ట్మెంట్స్, మాధవనగర్, రెడ్డి బస్తీలలోని గణనాథుడి మండపాలను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## భక్తుల పూజలందుకుంటున్న లంబోదరుడు



**సైదాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాలలో లంబోదరుడు భక్తుల నిత్య పూజలు అందుకుంటున్నారు. కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం పాలక మండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి పలు గణనాథుడి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి మండప నిర్వాహకులు పోలీసులు, భాగ్యనగర్ ఉత్సవ సమితి సూచనలు పాటిస్తూ భక్తి ప్రపత్తులతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం పాలక మండలి మాజీ ధర్మకర్త సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ల శారద


గణపతి పూజలో పాల్గొన్న నేరెళ్ల శారద

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవికాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్గుప్త ఆధ్వర్యంలో మహాగణపతి 38వ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో వాసవికాలనీ మహిళలు చిలుక మధురరెడ్డి, అయిత ధనలక్ష్మీ, బచ్చు రత్నమాల, వెంపటి జ్యోతి, వనం విజయ, తమన్నా సుజాత, లక్ష్మీ సుబ్రమ ణ్యం, మేఘమాల, భ్రమరాంబ, హైమావతి, శిరీష, చంద్రకళ, రాధా, సుచిత్ర, కమలకుమారి, విజయలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

## గణపతులకు జిన్నారం ప్రత్యేక పూజలు


గణపతి పూజలో పాల్గొన్న జిన్నారం విట్టల్రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్రెడ్డి పేర్కొన్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్కుమార్, ఎస్.కె.జాఫర్, రమణారెడ్డి, శ్రీనివాస్రెడ్డి, వీరన్నయాదవ్, పాల్గొన్నారు.

## గణపతికి అరవింద్ ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న మురుకుంట్ల అరవింద్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్లోని సౌభాగ్యపురం గణేశుని మండపాన్ని టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, రమేష్కుర్మా, అసోసియేషన్ సభ్యులు వెంకట్రెడ్డి, నర్సింహారెడ్డి, రమణయ్య, మూర్తి, సుధాకర్గుప్త, రాజు, ప్రహ్లాద పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్రెడ్డికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శ


మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఉప్పల్ ప్రస్తుత ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి సుభాష్రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా సుభాష్రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సుభాష్రెడ్డికి దేవుడు మరింత మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, బేతి సుభాష్రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కొలను వద్ద ఏర్పాట్లు : బండారు శ్రీవాణి


రామంతాపూర్లో వినాయక నిమజ్జన కొలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** రామంతాపూర్ గాంధీనగర్ కింద వినాయక నిమజ్జనాల నిమిత్తం జిహెచ్ఎంసి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గాంధీనగర్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కొలనును అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమె మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జిహెచ్ఎంసితో చర్చించి ప్రత్యేకంగా కొలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. చిన్న చిన్న విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేయాలని సూచించారు. నిమజ్జన కొలను వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఉలుగొండ నారాయణ దాస్, వేముల తిరుపతయ్య, కందగట్ల దయానంద రెడ్డి,పాల్గొన్నారు.


ఉప్పల్ రాఘవేంద్రకాలనీలో వినాయక మండపం వద్ద పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్రెడ్డి తదితరులు